# మన పురాణములు

కీ శే డి. నాగసిద్ధారెడి

(గత సంచిక తరువాయి)

విభజనము

పురాణములు మహాపురాణము లనియు ఉపపురాణములనియు రెండు విధములు. సంప్రదాయము ననుసరించి మహాపురాణములు పదునెనిమిది, ఉపపురాణములును పదునెనిమది. దేవీ భాగవతము అష్టాదశ మహా పురాణముల నిట్లు పేర్కొన్నది.

''మద్వయం, భద్వయం చైవ,
బ్రత్రయం, వ చతుష్టయం,
అ, నా, ప, లిం, గ, కూ, స్కా, ని
పురాణాని పృథక్ పృథక్.''

(మద్వయం=మత్స్య మార్కండేయ పురాణములు 2.

భద్వయం=భాగవత భవిష్య పురాణములు 2.

బ్రత్రయం=బ్రహ్మ, బ్రహ్మాండ, బ్రహ్మ వైవర్త పురాణములు 3.

వచతుష్టయం=విష్ణు, వరాహ, వామన, వాయు పురాణములు 4.

అ=అగ్నిపురాణము 1, నా=నారద పురాణము 1, ప=పద్మ పురాణము 1, లిం=లింగపురాణము 1, గ=గరుడ పురాణము 1, కూ= కూర్మ పురాణము 1, స్కా=స్కాంద పురాణము 1). ఈ పురాణముల యందలి బ్రహ్మవైవర్తమును వైవర్తమని ఔత్తరాహులు, కైవర్తమని దాక్షిణాత్యులు వ్యవహరింతురు. అష్టాదశ పురాణములలో శైవ పురాణము పేర్కొనబడక వాయుపురాణ ముట్టంకింప బడినది. కాని వాయు శైవ పురాణములు భిన్నములు గావని మత్స్య పురాణము నందలి ఈ శ్లోకము సాక్ష్యమిచ్చుచున్నది.

యత్ర తద్వాయవీయం స్యా
ద్రుద్రమాహాత్మ్య సంయుతమ్
చతుర్వింశత్సహస్రాణి
పురాణం శైవముచ్యతే.

(రుద్ర మహాత్మ్యము వెల్లడించునది వాయు వీయము. శివ పురాణము 24 వేల శ్లోకములు కలదని చెప్పబడుచున్నది.) సుప్రసిద్ధ

**ఉప పురాణములు పదునెనిమిది యని ప్రతీతయే గాని వివిధ పురాణము లొసగిన పట్టికలను చూడ అవి లెక్కకు మిక్కిలిగ కన్పట్టుచున్నవని శ్రీ మల్లాది సూర్యనారాయణ శాస్త్రి పట్టిక నిట్లిచ్చినారు.**

| | | | |
|---|---|---|---|
| నారదీయము | దేవీ పురాణము | ధర్మ | ఆది |
| బృహన్నారదీయము | కాళికా పురాణము | శివ ధర్మ | సౌర |
| నందీశ్వరము | చండికా పురాణము | బృహద్ధర్మ | నారద |
| బృహన్నందీశ్వరము | వాసిష్ఠ పురాణము | విష్ణుధర్మ | దౌర్వాస |
| శివ పురాణము | మారీచ పురాణము | విష్ణుధర్మోత్తర | కాపిల |
| సాంబ పురాణము | వారుణ పురాణము | నారసింహ | మానవ |
| గణేశ పురాణము | పారశర్య పురాణము | భార్గవ | ఔశనస |
| లింగపురాణము | వామన పురాణము | బ్రహ్మాండ | భవిష్యోత్తరములు |
| కల్కి పురాణము | సనత్కుమారీయము | | |

విమర్శకులు డా ఎ.డి. పుసాల్కర్ వాయు శివ పురాణములు భిన్నము లనియు, శివుని కీర్తించు వాయు పురాణమున శివ పురాణమునందు వలె శివావేశ మంతగ కనరాదనియు, ప్రాచీనము వాయవీయము, నవీనము శివపురాణము అనియు వివరించిరి. ఇట్లే అష్టాదశ మహాపురాణములలో స్థానము భాగవతమునకా? దేవీ భాగవతమునకా? అను ప్రశ్న బయలు దేరినది. రెండు శతాబ్దముల క్రిందటనే ఈ వివాద ముత్తర దేశమున విజృంభించి దక్షిణ దేశమునకు సైతము ప్రాకినది. కాశీ నివాసియగు గదా కాశీనాథభట్టు దేవీ భాగవతమే మహా పురాణములలోని దనియు, భాగవత మార్షమే కాదనియు నిరూపించుచు 'దుర్జనముఖ చపేటిక యను గ్రంథమును రచించెను. ఈ వాదమును నిరసించుచు రామాశ్రమి పండితుడు భాగవత మార్షమే యనియు, దేవి భాగవత మనార్ష మనియు వివరించి 'దుర్జనముఖ చపేటికా ఖండనము' అను మరియొక గ్రంథమును వెలయించెను. మరి యొక పండితుడు రామాశ్రమి పండుతుని వాదమును ఖండించుచు 'దుర్జన ముఖ పద్మ పాదుక' అను ఖండన గ్రంథమును వెలువరిచెను. ఈ రెండు వాదములలో విల్సన్, మేక్డోనల్, పర్గిటర్, కోల్‌బ్రూక్, మేజర్ డి. బసు, కోల్హాత్కర్, సి.వి. వైద్య, బి.ఎన్. కృష్ణమూర్తి శర్మ, ఎ.ఎన్. పాయ్, ఎ.డి. రాయ్, యస్. శ్రీ కంఠశాస్త్రి, గంగానాథ ఝా, మల్లాది సూర్యనారాయణశాస్త్రి మున్నగు సుప్రసిద్ధ ప్రాచ్య పాశ్చాత్య పండితులు సైతము భాగస్వాము లైరి. వీరి వాద సారాంశ మెట్లున్నను ''బృహద్ధర్మ పురాణాదులు కొన్ని యీ రెంటిని గూడ అష్టాదశ పురాణములలో చేర్చి యుండ వీని మహా పురాణత్వమును మనము చర్చింప పని లేదు. తక్కిన పురాణములవలె అవియు ఆర్షములే. వృత్రవధాశ్రయమైన భాగవతమువలెనే శుంభవధాశ్రయమైన దేవీభాగవతము గూడ చిర కాలము నుండి ప్రశంస

**పురాణములు మహా పురాణము లనియు, ఉప పురాణము లనియు రెండు విధములు.**

కెక్కినదే గాని వేరుగాదు. దీని వలె అదియు ద్వాదశ స్కంధము, అష్టాదశ సహస్ర గ్రంథము. దీనికి శ్రీకార మున్నది. దానికి దేవీశబ్దము. ఇది భాగవతము. అది మహా భాగవతము. ఇది కృష్ణ లీలాశ్రయము. అది పార్వతీ పరమేశ్వర విలాసాశ్రయము. ఈ దృశ మైన పోలికలను చూడగా భాగవత మును చూచి దేవీ భాగవత ముదయించినదని తోచుచున్నది'' (సంస్కృత వాఙ్మయచరిత్ర పార్ట్ 2) అను మల్లాది వారి సమన్వయ వాద మెంతయు సమంజసముగ నున్నదని నుడువ వచ్చును.

ఇట్లు పురాణోప పురాణ భేధముచే అనంతముగ పెరిగి పోయిన పురాణ వాఙ్మయమునందష్టాదశ మహా పురాణములను సత్యవతీసుతుడగు వ్యాస భగవానుడు రచించె నని ''అష్టాదశ పురాణానాం కర్తా సత్యవతీ సుతః'' అను భారత వాక్యమువలన తెలియుచున్నది. ఉప పురాణములు లెక్కకు మిక్కిలిగ నున్నను ప్రచారము నందవియు పదు నెనిమిది యనియే. వీని కర్తలను కూర్మ పురాణ మిట్లు పేర్కొనుచున్నది.

''అద్యం సనత్కుమారోక్తం,
నారసింహతతః పరమ్
తృతీయం వాయవీయం చ,
కుమారేణ చ భాషితమ్
చతుర్థం శివ ధర్మాఖ్యం,
సాక్షాన్నందీశ భాషితమ్
దుర్వాససోక్త మాశ్చర్యం,
నారదీయ మతః పరమ్
నందికేశ్వర యుగ్మంచ,
తథైవోశన పేరితమ్
కాపిలం వారుణం సాంబం,
కాళికాహ్వయమేవ చ
మహేశ్వరం తథా కల్కి,
దైవం సర్వార్థ సిద్ధిదమ్
పరాశరోక్తమపరం,
మారీచం భాస్కరాహ్వయమ్.

అష్టాదశ పురాణము సాత్త్విక రాజస తామస పురాణములని మువ్విధములు. పద్మ పురాణ మీ భేదమునిట్లు చెప్పినది--

‘‘వైష్ణవం నారదీయం చ,
తథా భాగవతం శుభమ్
గారుడం చ తథా పాద్మం
వారాహం శుభ దర్శనే
సాత్త్వికాని పురాణాని
విజ్ఞేయాని శుభాని వై
బ్రహ్మాండం బ్రహ్మవైవర్తం
మార్కండేయం తథైవ చ
భవిష్యం వామనం బ్రాహ్మం
రాజసాని నిబోధత
మాత్స్యం కౌర్మం తథా లైంగం
శైవం స్కాందం తథైవ చ
ఆగ్నేయం చ షడేతాని,
తామ సాని విపబోధ మే.’’

(విష్ణు, నారద, భాగవత, గరుడ, వరాహ, పద్మ పురాణములు సాత్త్వికములు. ఇవి విష్ణు దేవుని కీర్తించునవి.

బ్రహ్మ, బ్రహ్మాండ, బ్రహ్మవైవర్త, మార్కండేయ, భవిష్య, వామన పురాణములు రాజసములు. ఇవి అగ్ని భట్టారకుని, సరస్వతీ బ్రహ్మలను స్తుతించునవి.

అగ్ని, మత్స్య, కూర్మ, లింగ, శివ, స్కందములు తామసములు. ఇవి శివలింగ, గణనాయక, కుమార స్వాములను దుర్గను పొగడునవి.)

మత్స్య పురాణము సాత్త్విక రాజస తామస భేదములను పేర్కొనుటతో ఆగక సంకీర్ణమని మరియొక భేదమును కూడ ఇట్లు వివరించినది.

సాత్త్వికేషు పురాణేషు
మాహాత్మ్య మధికం హరేః
రాజసేషు చమాహాత్మ్యం
మధికం బ్రహ్మణోవిదుః
తద్వదగ్నేశ్చ మాహాత్మ్యం
తామసేషు శివస్య చ
సంకీర్ణేషు సరస్వత్యాః
పితౄణాం చ విగద్యతే.

శ్రీహరిని కీర్తించునవి సాత్త్వికములు, బ్రహ్మను పొగడునవి రాజసములు, అగ్నిని, శివుని స్తుతించునవి తామసములు, సరస్వతిని, పితృదేవతలను పొగడునవి సంకీర్ణములు అని భావము.)

తామస పురాణములు చదువరాదనియు, అవి దుర్గతి దాయకములనియు పారా శర్యోప పురాణము వచించినది. అందుకు కారణము మృగ్యము. సత్త్వరజస్తమో విభాగము పురాణములకు మాత్రమే పరిమితము గాదు. యజుర్వేదము సాత్త్వికము, ఋగ్వేదము రాజసము, సామ వేదము తామసము, గౌతమ శంఖ లిఖితాది స్మృతులు, న్యాయ సాంఖ్యాది శాస్త్రములు తామసములు, ఇత్యాదిగా ఈ భేదము శ్రుతి స్మృత్యాదులకు


Statement about ownership and other particulars about

ఖిఅ్కఖీఏఅఎఐఖు **(MONTHLY)**

**FORM IV**

*See Rule 8*

| | | | |
|---|---|---|---|
| 1. | Place of Publication | : | TIRUPATI |
| 2. | Periodicity of its Publication | : | Monthly |
| 3. | Honorary Editor | : | Ajeya Kallam, I.A.S., Executive Officer, T.T.D. |
| 4. | Printer's Name | : | I. Parvateeswara Rao, B.A., L.P.T., |
| | Whether citizen of India | : | Yes |
| | Address | : | Manager, T.T.D. Press, Tirupati. |
| 5. | Editor & Publisher's Name | : | Dr. N.S. Rama Murthy, |
| | Whether citizen of India | : | Yes |
| | Address | : | Editor, Sapthagiri T.T.D. Journal, Tirupati |
| 6. | Name and addresses of individuals who own the Newspaper and partners or shareholders holding more than one percent of the Total Capital | | Board of Trustees represented by the Executive Officer on behalf of T.T.D., Tirupati. |

*I, N.S. Ramamurthy, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.*

TIRUPATI
Date : 28-2-2003

**(Sd.) N.S. RAMAMURTHY**
*Signature of the Publisher*

సైతము చెప్ప బడినది. సకల చరా చర జగత్సృష్టికి మూల కారకుడగు పరమా త్ముడే సత్త్వ రజస్తమో గుణ భేదము లతో విష్ణు బ్రహ్మ ఈశ్వరులుగా రూపొం దినాడు. సమస్త సృష్టియు సత్త్వరజ స్తమోగుణ పూరితము త్రిగుణాత్మ్క లగు త్రిమూర్తులలో హెచ్చు తగ్గులు లేనట్లే సాత్త్విక రాజస తామస పురా ణముల యందును హెచ్చు తగ్గులు లేవు. వీనికి నిర్గుణము నిరంజనము నిత్యము శుద్ధము అగు చైతన్యమే మూలమని సకల పురాణ సారాంశము. ఈ రహస్యమును సమరస భావముతో గ్రహించి నప్పుడే సమస్త పురాణము లకు సమన్వయము సాధింప శక్య మగును.

ఇక పురాణములను ఆధునిక విమర్శకులెట్లు విభజించిరో తిలకిం తము. వి. రామచంద్ర దీక్షితర్ బ్రాహ్మము, పాద్మము బ్రహ్మ దేవుని, బ్రహ్మ వైవర్తము సూర్య భగవానుని, ఆగ్నేయము అగ్నిభట్టారకుని, శైవ స్కాంద లింగ కూర్మ వామన భవిష్య మత్స్య మార్కండేయ బ్రహ్మాండ పురాణములు ఈశ్వరుని, నారదీయ, భాగవత, గరుడ విష్ణు పురాణములు విష్ణు దేవుని స్తుతించునవి అని విభ జించిరి. అమర సింహునిచే చెప్పబడిన పురాణ పంచ లక్షణములకు సమీ పమున నున్నవి, ప్రక్షిప్తములు తక్కు వగ చేరినవి యగు పురాణములు ప్రాచీనములనియు, పంచ లక్షణము లకు కట్టుబడక విషయ విస్తారముచే నొప్పు పురాణములు అర్వాచీనము లనియు శ్రీ పుసాల్కర్ స్థూల విభజన మొకటి గావించిరి. ఇతని అభిప్రాయ మున వాయు, బ్రహ్మాండ, మత్స్య, విష్ణు పురాణము లతి ప్రాచీనములు. శ్రీహరి ప్రసాద శాస్త్రి పురాణ వాఙ్మయ మును నిశితముగ పరిశీలించి క్రింది విధమున ఆరు విభాగములనను గావించి విమర్శకుల ప్రశంసకు పాత్రులైరి. అవి--

1. విజ్ఞాన సర్వస్వము లనదగిన పురాణములు:

అ. గారుడము;

ఆ. ఆగ్నేయము;

ఇ. నారదీయము.

2. తీర్థవ్రత మాహాత్మ్యాదుల నధికముగ వర్ణించు పురాణములు:

అ. పాద్మము;

ఆ. స్కాందము;

ఇ. భవిష్యము.

3. ప్రక్షిప్తములు చేరి పెరిగిన పురాణములు:

అ. బ్రాహ్మము;

ఆ. భాగవతము;

ఇ. బ్రహ్మ వైవర్తము.

4. చారిత్రకాంశము లధికముగ గల పురాణములు:

అ. బ్రహ్మాండ పురాణము;

ఆ. వాయు పురాణము.

5. మత ప్రాధాన్యము గల పురాణములు:

అ. లైంగము;

ఆ. వామనము;

ఇ. మార్కండేయము.

6. విష్ణుని అవతార నామములు గల పురాణములు:

అ. మాత్స్యము;

ఆ. కౌర్మము;

ఇ. వారాహము.

ఇట్లు ప్రాచీనుల చేతను, నవీనుల చేతను విభజింపబడిన పురాణ వాఙ్మయం మొక విజ్ఞాన సాగరము. ఇందొక్కొక్కటి లేదా కొన్ని యేదే నొక దేవత కాధిక్యమును చెప్పినను అన్య దేవతా నిరసనము నెంత మాత్రము చేసినవి కావు. ''ఏకం సత్ విప్రా బహుధా వదంతి'', ''ఏకో వశీ సర్వ భూతాంతరాత్మా, ఏకం రూపం బహుధా యః కరోతి, తమాత్మస్థం యే ను పశ్యంతి ధీరా స్తేషాం సుఖం శాశ్వతం నేతరేషామ్'' - ''ఏకోదేవః సర్వభూతేషు గూఢ స్సర్వవ్యాపి సర్వభూతాంతరాత్మా, కర్మాధ్యక్ష స్సర్వ భూతాధివాస స్సాక్షీ చేతా కేవలో నిర్గుణశ్చ'' అను ప్రమాణములు భారతీయ సంస్కృతికి జీవనాడులు. పురాణములలో కొన్నింట శివోత్కర్షము, కొన్నింట విష్ణు ప్రాశస్త్యము, మరి కొన్నింట ఇతర దేవతా ప్రాముఖ్యము వర్ణింపబడి యున్నను ఆ యా మూర్తి విశేషమువలన జనులకు భక్త్యతి శయము, చిత్తైకాగ్ర్యము అలవడునను నమ్మకమున ఇవి యొక్కొక్కటి ఒక్కొక్క దేవత కాధిక్య మిచ్చినవేగాని వాని యందు భేదబుద్ధి పాటించిగాదు. అనేకత్వమున ఏకత్వమును దర్శించిన సర్వ సమన్వయ దృష్టి పూరితములే పురాణములని నుడువ వచ్చును.